క్లుప్తంగా

సభను జయప్రదం చేయాలి



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘంలో నేడు తెలంగాణ ప్రజాస్వామ్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని భారత జాతీయవాదుల ఉద్యమ సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణప్రసాద్, టీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వినాయక్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మిక, రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, రాజ్యాంగాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. నాయకులు జేపీ గంగాధర్, సాయినాథ్, దాసు, పీడీఎస్‌యూ నాయకులు రాజేశ్వర్, ప్రిన్స్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బైబిల్ తరగతులు ప్రారంభం



డిచ్‌పల్లి: మండలంలోని బర్దిపూర్ సీఎస్ఐ వెస్లీ చర్చిలో శుక్రవారం వేసవి విరామ బైబిల్ తరగతులు ప్రారంభమైనట్లు పాస్టర్ దినకర్ తెలిపారు. సండే స్కూల్ సూపరిండెంట్ ఇందిర, టీచర్స్ ప్రతిమ, కృప, సావిత్రి, దెబోరా పిల్లలకు పాఠాలు బోధించారు. 40 మంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

పిరమిడ్ ధ్యాన కేంద్రం..



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో పిరమిడ్ ధ్యాన కేంద్రంను ఫిజియోథెరపి వైద్యురాలు నీలిమ శుక్రవారం ప్రారంభించారు. ధ్యానం ద్వారా శారీరకంగా, మానసికంగా ఉన్న సమస్యలు తొలగిపోతాయని బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ వివరించారని నీలిమా తెలిపారు. అంజయ్య, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ



సిరికొండ: హైద్రాబాద్‌లో ఇటీవల నిర్వహించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల స్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ పోటీల్లో సిరికొండ మండలంలోని చీమన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పీఈటీ నవీన్ కుమార్ శుక్రవారం తెలిపారు. తమ గ్రామానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడంపై హెచ్‌ఎం శ్రీనివాస్, గ్రామస్తులు, ఇండియా కోచ్ కృష్ణ, విద్యాసాగర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, గంగామోహన్, మధుసూదన్‌రెడ్డి, వినోద్ హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఖలీల్‌వాడి: నగరంలోని 17వ డివిజన్ అభయ హస్తం కాలనీ సభ్యులు పలువురు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దుబ్బలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత హాజరై, పూజలు నిర్వహించారు. కవితరెడ్డి, కేశవేణు, గడుగు గంగాధర్, కర్నాకర్ తదితరులు ఉన్నారు.

ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌అర్బన్: వేసవి సెలవుల్లో ప్రత్యేక తరగతుల పేరిట ఫీజులను వసూలు చేస్తున్న ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్‌లో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేపట్టిన పాఠశాలలపై, అనుమతులు లేని బడులపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు ప్రిన్స్, వంశీ, దేవిక, బిందు, అజయ్ పాల్గొన్నారు.

అద్దె భవనాల్లో ఇంకెన్నాళ్లు?

- రూరల్ మండల ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కరువు
- సౌకర్యాలు లేక ఇబ్బందులు



అద్దె భవనంలో కొనసాగుతున్న పోలీస్‌స్టేషన్



ముబారక్‌నగర్‌లో అద్దె భవనంలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయం

నిజామాబాద్ రూరల్: మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు లేక కార్యాలయాల సిబ్బంది, మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలో 19 గ్రామాలు ఉన్నాయి. జిల్లా కేంద్రంలోనే వివిధ ప్రాంతాల్లో మండల కార్యాలయాలు ఉన్నాయి. కానీ ఆయా శాఖల కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతుండటంతోపాటు దూరంగా ఉండటంతో మండల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

ఇదీ పరిస్థితి..

మండలంలో ప్రభుత్వ స్థలాలు ఉన్న సర్కారు భవనాలు నిర్మించుకోలేని పరిస్థితి నెలకొంది. తహసీల్దార్ కార్యాలయం గంగాస్థాన్ దాటిన తరువాత అద్దె భవనంలో కొనసాగుతుంది. అదేవిధంగా జిల్లా పరిషత్ పక్కన ఉన్న పాత ప్రభుత్వ భవనంలో ఎంపీడీవో కార్యాలయం కొనసాగుతుంది. బైపాస్ రోడ్డు పక్కన కేసీఆర్ కాలనీలోగల ఓ అద్దె భవనంలో రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. మారుతినగర్ కాలనీలో పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. తహసీల్దార్, పోలీస్ స్టేషన్ కార్యాలయాలకు దాదాపు నెలకు రూ. 15వేల నుంచి రూ.20వేల వరకు అద్దె చెల్లిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం ముబారక్‌నగర్‌లో రెండో ఫ్లోర్‌లో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మండలంలోని తిర్మన్‌పల్లి, ఆకుల కొండూర్, పాల్దా, గుండారం మల్కాపూర్, శ్రీనగర్,లక్ష్మపూర్, శాస్త్రీ నగర్, మాధవనగర్‌తో పాటు గంగాస్థాన్ ఫేస్-1 గంగాస్థాన్ ఫేస్-2, మారుతీనగర్, గూపన్‌పల్లి, ముబారక్ నగర్, మారుతీనగర్ పాంగ్రా, బ్యాంక్ కాలని, 1, 2, 18 డివిజన్‌లలో ఉన్న ఖానాపూర్, కాలూర్ గ్రామాల వారు నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి పనులు చేసుకోవాలంటే ఇబ్బందిగా ఉందని అంటున్నారు. ప్రయాణ భారంతోపాటు సమయం వృథా అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

రూరల్ మండలానికి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నగరంలోని ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లలంటే ఆటో రిక్షాలు పట్టుకుని వెళ్లాల్సివస్తోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి...

–కొర్వ రాజేంద్ర ప్రసాద్, 1వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు

సొంత భవనాలు నిర్మించాలి..

రూరల్ మండలంలో ప్రభుత్వ భవనాలకు సొంత భవనాలు లేవు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ అద్దె భవానాల్లోనే కొనసాగుతున్నాయి. ఎంపీడీవో కార్యాలయం శిథిలావస్థ భవనంలో కొనసాగుతంది. ప్రభుత్వం వెంటనే స్పందించి మండల కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలి.

–శంకర్, దుబ్బ

కూలీలకు వేతనం ఎక్కువ వచ్చేలా చూడాలి




నర్సింగ్‌పూర్‌లో చెరువు పూడికతీత పనులు చేస్తున్న అధికారులు.. జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో

డిచ్‌పల్లి: ఉపాధి హామీ కూలీలకు వేతనం ఎక్కువ వచ్చేలా, వారికి ఇచ్చిన పనులు పూర్తి చేసేలా చూడాలని డీఆర్‌డీవో సాయాగౌడ్ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని నర్సింగ్‌పూర్ (కొత్తపేట) గ్రామంలోని గూండ్ల చెరువులో శుక్రవారం ఆయన ఏపీవో సుధాకర్‌రెడ్డి, టీఏ అరుంధతి, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు సుమలత, రాంచందర్, బాలనర్సయ్య, సుధాకర్, సంధ్య, భూపాల్, రాజు, గోదావరి, బాలరాజ్, శ్రీనాథ్, మహిపాల్, సుధాకర్, శైలజ, గంగాధర్‌లు రెండు బృందాలుగా ఏర్పడి పూడికతీత పనులు నిర్వహించారు. అదే సమయంలో చెరువును సందర్శించిన డీఆర్‌డీవో సాయాగౌడ్, అంబుడ్స్‌మెన్ శ్రీనివాస్, విజిలెన్స్ ఆఫీసర్ నారాయణ వారితోపాటు మట్టిని తవ్వారు. ఈసందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు దినసరి వేతనం ఎక్కువ వచ్చేలా కొలతలు ఇవ్వడం ఎలా, ఎన్ని ట్రిప్పులు పని చేయాలి, ఎంత కొలతకు పని చేస్తే ఎంత డబ్బులు వస్తాయి అనే విషయాలపై ఈజీఎస్ సిబ్బందికి స్వయంగా పని చేసి అవగాహన కల్పించారు. ఉపాధి సిబ్బంది చేసిన పనులకు కొలతల ప్రకారం ఒక బృందానికి రూ.230, మరొక బృందానికి రూ.271 వేతనం సరాసరి రూ.250లు వచ్చినట్లు డీఆర్‌డీవో తెలిపారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ..

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలో శుక్రవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా డీఆర్డీవో సాయాగౌడ్ మాట్లాడుతూ.. సిబ్బంది అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి కూలీల జాబ్ కార్డులను వెంటనే అప్డేట్ చేయాలని సోషల్ ఆడిట్ పనుల నివేదికను డీఆర్పీలు చదివి వినిపించారు. ఏపీవో రవి, ఎస్సార్పీ భగవంతరావు, విజిలెన్స్ అధికారి నారాయణ, అంబుడ్స్‌మెన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి



నగరంలో ప్రచారం చేస్తున్న బిగాల గణేశ్‌గుప్తా



లోలంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్

- నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని 37వ డివిజన్‌లో శుక్రవారం ఆయన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తరపున ఇంటింటి ప్రచారం చేశారు. బిగాల మాట్లాడుతూ.. రాముడు కోసం లక్ష్మణుడిలా గణేష్ బిగాల నిరంతరం బీఆర్ఎస్ గెలుపు కోసం శ్రమిస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో ప్రశ్నించే గొంతును గెలిపించుకోవడమే లక్ష్యమని, బాజిరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ప్రజలను మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అటకెక్కించిందన్నారు. మళ్లీ సీఎంగా కేసీఆర్‌ను చూడాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. మేయర్ నీతూ కిరణ్, శేఖర్, ప్యాట సంతోష్, ప్రభాకర్‌రెడ్డి, సుజిత్‌సింగ్, సత్యప్రకాశ్, నరేష్‌యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశం..

ఇందల్వాయి: మండలంలోని లోలం గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ సమావేశంలో పాల్గొని, మాట్లాడారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. జెడ్పీటీసీ సుమన రెడ్డి, మండల అధ్యక్షుడు దాసు, నాయకులు మోహన్ నాయక్, కుమార్ పాల్గొన్నారు.

మార్కులే జీవితం కాదు



డాక్టర్ కేశవులు

నిజామాబాద్‌నాగారం: పరీక్షల్లో మార్కులే జీవితం కాదని, ఫెయిల్, మార్కులు తక్కువ రావడంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం సరికాదని తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్, మానసిక వైద్య నిపుణులు డాక్టర్. బి.కేశవులు పేర్కొన్నారు. నగరంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్ ఫలితాల్లో ఫెయిలైన ఓ ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మరొకరు ఫలితాలకు ముందు ఫెయిల్ అవుతానన్న భయంతో ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. నేటి సమాజంలో విద్యార్థులు చిన్న తప్పిదాలను, అపజయాలను, అతిగా ఊహించుకొని పరీక్షల్లో ఫెయిల్ అయితే ఇక జీవితమే లేదన్నట్టుగా భయపడి, భవిష్యత్ ఉన్న జీవితాన్ని మధ్యంతరంగానే ముగించేస్తున్నారన్నారు. నవమాసాలు మోసి, పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను కాదనుకొని, క్షణికావేశంలో తీసుకుంటున్న అపరిపక్వ నిర్ణయాలు తల్లిదండ్రులను జీవితకాలం పాటు బాధిస్తుంటాయనే విషయాన్ని పిల్లలు ఆలోచించాలన్నారు. ఒక ఆత్మహత్య పదుల సంఖ్యలో ఇతరులను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. ఈ ప్రపంచంలో నూటికి 60 శాతం మంది తమ జీవితకాలంలో ఏదో ఒక పరీక్షల్లో ఫెయిల్ అయిన వాళ్లే నన్న విషయం తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా అకాడమిక్‌లో సక్సెస్ అయినవాళ్లందరూ జీవితంలో సక్సెస్ కాలేకపోతున్నారన్నారు. అలాగే అకాడమిక్‌లో ఫెయిల్ అయిన వాళ్లలో చాలామంది జీవితంలో ఎక్కువగా రాణిస్తున్న సంఘటనలు కోకొల్లలు ఉన్నాయన్నారు. విద్యాపరంగా ఎదురుదెబ్బలు తిని విజయవంతమైన ప్రసిద్ధ వ్యక్తులలో థామస్ ఎడిసన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, వాల్ట్ డిస్నీ ఉన్నారనీ వాళ్ల జీవితాలను చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యా వ్యవస్థ నిర్మాణాత్మక అంశాలపై లోతైన ఆత్మపరిశీలన అవసరమని, విద్యా నిర్మాణాన్ని సంస్కరిస్తూ విద్యార్థుల ఆత్మహత్యలను ఒక సంక్షోభంగా గుర్తించి, సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకొని, ఆత్మహత్యలు కట్టడి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కాంగ్రెస్ పార్టీకి యువత మద్దతు తెలపాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్

నిజామాబాద్‌అర్బన్: నిరుద్యోగులు, యువత రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్ కోరారు. నగరంలో శుక్రవారం ఆయన మొహబ్బత్ కి దుకాణ్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ యువ న్యాయ గ్యారంటీలను విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచిందని, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు దులుపుకున్నారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యువత, నిరుద్యోగులు మద్దతు తెలపాలని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఐదు యువ న్యాయ గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. నాయకులు వంశీ, శివ, రాజేష్, నిఖిల్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పలు గ్రామాల్లో ఆయన ఎంపీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు.

'ఆరోగ్య హోమియో కేర్' ప్రారంభం

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని గంగస్థాన్-1లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య హోమియోకేర్ ఆస్పత్రిని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యుడు పవన్‌కుమార్, పలువురు నాయకులు తదితరులు పేర్కొన్నారు.

వాహనాలను తనిఖీ చేయాలి

ఆర్మూర్‌టౌన్: ఎన్నికల్లో నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తహసీల్దార్ గజనాన్ అధికారులకు సూచించారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఫ్లైఓవర్ వద్ద పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేశారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన



డొంకేశ్వర్: మండలంలోని దత్తాపూర్‌లో నూతనంగా నిర్మించిన ఆలయంలో జగదాంబ మాత, సేవాలాల్ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో యజ్ఞ హోమాలు, పూర్ణాహుతి, పూజలు చేపట్టారు .అనంతరం అన్నదానం చేశారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బంజార యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు అభినందన



సహస్రరెడ్డి



సిరికొండలో విద్యార్థులను అభినందిస్తున్న సీఐ

సిరికొండ/ధర్పల్లి/నిజామాబాద్‌నాగారం: ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శుక్రవారం పలువురు అభినందించారు. సిరికొండ మండలం న్యావనంది గ్రామానికి చెందిన విద్యార్థిని మెతుకుల సహస్రరెడ్డి కరీంనగర్‌లోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో చదువుతోంది. ఆమె ఎంఈసీ ఫస్టియర్‌లో 493 మార్కులు సాధించింది. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్‌లో రాణించిన సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను ధర్పల్లి సీఐ భిక్షపతి శుక్రవారం అభినందించారు. ధర్పల్లిలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎడ్ల సృజన ఫస్ట్ ఇయర్ బైపీసీలో 435 మార్కులు సాధించడంతో మండల కాంగ్రెస్ నాయకులు ఆమెను అభినందించి సన్మానించారు. అలాగే జిల్లాకు చెందిన తైక్వాండో క్రీడాకారిణి బాధవత్ సాయి ప్రసన్న బైపీసీ ఫస్టియర్‌లో 436 మార్కులు సాధించడంతో నిజామాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జేసీఐ ఇందూర్ అధ్యక్షుడుమనోజ్ కుమార్, అసోసియేషన్ సభ్యులు సన్మానించారు.సుభాష్ రెడ్డి, జైపాల్, ప్రదీప్, నాగేందర్, నేహ, ఆర్మూర్ బాలరాజ్, శ్రీనివాస్, సామెల్, మహేందర్, రమేష్, రాకేష్ ఉన్నారు.




ధర్పల్లిలో విద్యార్థిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు.. నగరంలో విద్యార్థిని సన్మానిస్తున్న తైక్వాండో సభ్యులు

నేడు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ప్రచారం

సిరికొండ: మండలంలోని న్యావనంది, గడ్కోల్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం ప్రచారం నిర్వహిస్తారని పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యసభ ఎంపీ కేఆర్ సురేష్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. ప్రచారానికి పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,200	వెండి (కిలో)	85,000
22 క్యారెట్స్	67,525	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	60	పచ్చిమిర్చి	70	100
జీరకాయ	45	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	30	60	గోజగడ్డ	40	60
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	45	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 రత్నం (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30
- స్క్రీన్-2 టిల్లు స్క్వేర్ (తెలుగు)-1.40 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.40, 10.30, కొంచెం హాట్‌కే (తెలుగు) - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 రత్నం (తెలుగు) - 11.30, 2.45, 6.00, 9.15
- స్క్రీన్-2 గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు)- 1.40, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.20, 10.35, బడే మియా చోటే మియా(3డీహిందీ)-7.15
- స్క్రీన్-3 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 1.00, టిల్లు స్క్వేర్ (తెలుగు)-4.00, 10.35, ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 7.10
- స్క్రీన్ -4 ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 1.10, కొంచెం హాట్‌కే (తెలుగు) - 4.35, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 7.15, 10.40

దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	హ్యాపీడేస్ (తెలుగు)
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	రత్నం (తెలుగు)

బీజేపీ నుంచి శ్రీనివాస్‌రావు సస్పెండ్

సుభాష్‌నగర్: బీజేపీ నిబంధనలు ఉల్లంఘించి, క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడినందుకు నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ నాయకుడు మీసాల శ్రీనివాస్‌రావును పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో ఢిల్లీలో మీసాల శ్రీనివాస్‌రావు ప్రెస్‌మీట్‌లో అర్వింద్‌కు పార్టీ టికెట్ ఇవ్వవద్దని పలు ఆరోపణలు చేశారు. అంతేగాకుండా జాతీయ నాయకులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. తాజాగా నిజామాబాద్ ఎంపీ స్థానానికి శ్రీనివాస్‌రావు రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఆయనపై క్రమశిక్షణా రాహిత్యం కింద పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్యనగర్‌లో కుమ్మరి శాలివాహన సంఘం నూతన కార్యవర్గంను శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గుమ్మడిల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా. నిజాంపటన్ం అంకంరావు, ఉపాధ్యక్షులుగా కనకం గంగాధర్, పారెళ్ల ఏడుకొండలు ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా విజ్జగిరి రవికుమార్‌శెట్టి, కార్యనిర్వహణ కార్యదర్శిగా గుమ్మడిల్లి గోపాల్, ప్రచార కార్యదర్శిగా కేతరాజు పల్లి ఏడుకొండలు, సహాయ కార్యదర్శిగా గురుస్వామి, కోశాధికారిగా ఏడుకొండలు, సహాయ కోశాధికారులుగా రామాంజనేయులు, సాంబయ్య, బ్రహ్మయ్య. సలహాదారులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, క్రియాశీల సభ్యులుగా శ్రీనివాస్, బాలకృష్ణ, అంజయ్య, వీరాంజనేయులు ఎన్నికయ్యారు.

చదువుతో పాటు సమాజాన్ని చదవాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు చదువుతోపాటు సమాజాన్ని చదవాలని, అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని జిల్లా ఇంటర్ అధికారి రవికుమార్ పేర్కొన్నారు. ఇటీవల ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో మోడల్ ఎప్‌సెట్- నీట్ మోడల్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనుబరించి విద్యార్థులకు శుక్రవారం నిజామాబాద్ డీఐఈవో కార్యాలయంలో డీఐఈవో రవి కుమార్ బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మోడల్ పరీక్షలు రాయడం వల్ల వి ద్యార్థులకు పరీక్షలపై అవగాహన వస్తుందన్నారు. అంజలి, రఘురాం, నవీన్, రంజిత్ పాల్గొన్నారు.